జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం, ఏప్రిల్ 6, 2024 పేజీలు : 08

## బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళి



**హాజరైన జిల్లా కలెక్టర్, అధికారులు**

కరీంనగర్, ఏప్రిల్ 5, (ప్రజా జ్యోతి): మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్ లోని మంచిర్యాల చౌరస్తా లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మిగతా 2లో..



# కాంగ్రెస్ విధానాల వల్లే రైతులకు కష్టాలు

- ప్రభుత్వ వైఫల్యం వల్లే ఎండిపోతున్న పంటలు
- ఇది కాలం తెచ్చిన కరవా.. కాంగ్రెస్ తెచ్చిన కరవా
- రైతులను ఆదుకోకపోతే ఊరుకునేది లేదు
- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 5, (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ విధానాల వల్లే రాష్ట్రంలో రైతులు కష్టాలు అనుభవిస్తున్నారని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. ఉమ్మడి కరీంనగర్ పర్యటనలో భాగంగా సిరిసిల్ల పార్టీ కార్యాలయంలో (కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో పంటలు ఎండిపోయాయన్నారు. రైతులను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చనిపోయిన రైతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలన్నారు. రైతులను, చేనేత కార్మికుల్ని ఆదుకోకపోతే ఊరుకునేది లేదన్నారు. 'రాష్ట్రంలో 15 నుంచి 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని, నీటి నిర్వహణ గురించి ఈ ప్రభుత్వానికి సరైన అవగాహన లేదన్నారు. నాణ్యమైన విద్యుత్తు అందక మోటార్లు కాలిపోతున్నాయని, ప్రభుత్వ వైఫల్యం వల్లే పంటలు ఎండిపోయాయన్నారు. వర్షపాతం లేకపోవడం వల్ల పంటలు ఎండుతున్నాయని కాంగ్రెస్ నేతలు అంటున్నారని, ఇవాళ ప్రతి పల్లె రోధిస్తోందని, ఇది కాలం తెచ్చిన కరవా కాంగ్రెస్ తెచ్చిన కరవా అని దుయ్యబట్టారు. రైతు బంధుపై ఈ ప్రభుత్వానికి ఒక దశ దిశా లేదని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్న వస్త్రం కోసం పోతే, ఉన్న వస్త్రం ఊడినట్లుగా ఉంది పరిస్థితి ఉందన్నారు. కొత్త ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని నాలుగు నెలలు ఆగామని, ఇక ఊరుకునేది లేదని కేసీఆర్ అన్నారు. వంద రోజుల్లో 209 మంది రైతులు చనిపోయారని, 48 గంటల్లో లిస్ట్ ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు అడిగారని, నాలుగు గంటల్లోనే సీఎస్‌కు వివరాలు పంపామన్నారు. చనిపోయిన రైతు కుటుంబాలకు ప్రభుత్వం రూ.25 లక్షల పరిహారం మిగతా 2లో..

---

## మహనీయుల జీవిత చరిత్రను అన్ని వర్గాల వారు తెలుసుకోవాలి



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ – 05: మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని, వారి చరిత్రను, వారు చేసిన త్యాగాలను మనమంతా తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మిగతా 2లో..

## జల్సాలు వద్దన్నాడని మరువన్న తండ్రిని హతమార్చాడు

**దర్యాప్తు చేస్తున్న మెటుపల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు**



మల్లాపూర్, ఏప్రిల్ 05,ప్రజా జ్యోతి: పొట్టగూటికోసం వలస వచ్చి కూలీపనులు చేసుకుంటూ జీవితాన్ని గెంటుకస్తున్న ఓ (మరువన్న) తండ్రి భార్య మొదటి భర్త కోడుకు ఇంట్లో ఉంటూ జల్సాలు, తాగుడు వద్దన్నాడని చెప్పింనందుకు నాకు చెప్పే వాడివా అంటూ కోడుకు నరికి హతమార్చి పరారైన సంఘటన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మిగతా 2లో..



## బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళి

మొదటిపేజీ తరువాయి..

పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో కే మహేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ నతానియల్, మున్సిపల్ కమిషనర్ బీ శ్రీనివాస్, డీఆర్డీఓ శ్రీధర్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విధానాల వల్లే రైతులుకు కష్టాలు



మొదటిపేజీ తరువాయి..

ఇవ్వాలని, ఎకరానికి రూ.25వేలు చొప్పున పరిహారం చెల్లించాలన్నారు. పదేళ్ల క్రితం చేనేత కార్మికుల పరిస్థితి ఎలా ఉందో ఇప్పుడు అలా తయారైందన్నారు. చేనేత కార్మికులను ఆదుకోకపోతే రాష్ట్రం రణరంగంగా మారుతుందని, భారాస కంటే 1.80 శాతం మాత్రమే కాంగ్రెస్‌కు ఎక్కువ ఓట్లు వచ్చాయని, మోసపూరిత హామీలు చూసి ప్రజలు మోసపోయారన్నారు. గత వేసవి 14,500 మెగా వాట్ల విద్యుత్ సరఫరా జరిగిందని, ఈ వేసవిలో గతేడాది కంటే 700 యూనిట్లు మాత్రమే అదనంగా వచ్చిందన్నారు. ఎన్టీపీసీ నుంచి అదనంగా 1400 మెగావాట్ల లభ్యత పెరిగితే 700 మెగావాట్లు మాత్రమే సరఫరా చేశారని, కాళేశ్వరాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి నీళ్లివ్వాలని ఆరాటపడ్డామని తెలిపారు. 6 నెలలు తపస్సు చేసి కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేశామని, మేడిగడ్డ వద్ద 300 పిల్లర్లు నిర్మించామని, అందులో 3 పిల్లర్లు కుంగిపోతే మొత్తం మునిగిపోయినట్లు ప్రచారం చేస్తున్నారన్నారు. కాళేశ్వరం డిజైన్ల విషయంలో కాంగ్రెస్ వాళ్లకు తెలివి లేదని, రైతులను, చేనేతలను ఆదుకోకపోతే ఇకపై ఊరుకునేది లేదని కేసీఆర్ అన్నారు.

## జల్సాలు వద్దన్నాడని మరువన్న తండ్రిని హతమార్చాడు

మొదటిపేజీ తరువాయి..

మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... అంబదాస్ గత 15 సంవత్సరాల క్రితం కండెల బోజవ్వను రెండో వివాహం చేసుకొని అప్పటి నుండి మల్లాపూర్ మండల కేంద్రంలోని దుర్గమ్మ కాలనీలో నివాసం ఉంటున్నాడు. కాగా మృతుని భార్యకు మొదటి భర్త ద్వారా కొడుకు కండెం రవితేజ ఉన్నాడు. ఈ క్రమంలో గత 20 రోజుల నుంచి అంబదాస్ ఏదైనా పని చేసుకోవాలని కొడుకును మందలించాడు. దీన్ని మనుసులో పెట్టుకొని పథకం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటిలో ఒంటరిగా ఉండగా అదే అదునుగా బావించి రవితేజ పదునైనా ఆయుధంతో నరికి చంపి పారిపోయాడు. సంఘటన స్థలాన్ని మెట్పల్లి డిఎస్పీ ఉమామహేశ్వర రావు,సిఐ నవీన్ పరిశీలించిగా,ఎస్ఐ కిరణ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# మహనీయుల జీవిత చరిత్రను అన్ని వర్గాల వారు తెలుసుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించిన అనంతరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహనీయుల జీవితం నుంచి మనం వారి పనితీరు, వారు దేశం కోసం చేసిన త్యాగాలు తెలుసుకోవడానికి ఇట్టి కార్యక్రమాలు దోహదపడతా యని అన్నారు. మనదేశం దృఢంగా ఉంటూ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, అన్ని మతాల, వర్గాల వారు ఇక్కడ ప్రశాంతంగా నివసించే వాతావరణం ఏర్పడడానికి మనం రచించుకున్న రాజ్యాంగం రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారని, కీలక సమయంలో సరిహద్దులను కాపాడి దేశాన్ని ఒక్కటి చేసిన మహనీయుడని, రాజకీయాల్లో సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని కలెక్టర్ పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్తగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్



రామ్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు.బాలికల విద్యకు సైతం ఆయన ప్రాధాన్యత కల్పించారని, తన కుమార్తెను ఇండియన్ ఫారిన్ సర్వీస్ వంటి ఉన్నత చదువులు చదివించారని, మహిళలు చదివితే కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి అవకాశం ముంటుందని తెలియజేసిన మహనీయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగలైశ్వర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, డి.ఆర్.డి. ఓ. రవీందర్, డి.పి. ఓ. ఆశాలత, మత్స్య శాఖ అధికార భాస్కర్, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# భానుడి భగభగ

- **జిల్లాలో పెరిగిన పగటి ఉష్ణోగ్రతలు**
- **40 డిగ్రీల వరకు దాటుతున్న ఎండ తీవ్రత**
- **మల్లాపూర్ మండలంలో రికార్డు స్థాయిలో సూర్యుడి ప్రతాపం**
- **మునుముందు మరింత పెరిగే అవకాశం**
- **వడదెబ్బ తగలకుండా ఉండేందుకు అప్రమత్తత అవసరం**
- **ప్రజలు జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్యులు**



మెట్ పల్లి, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి) : జిల్లాలో ఈయేడు వేసవి ప్రారంభంలోనే మాడుపగిలే ఎండలు దంచి కొడుతున్నాయి. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే మున్ముందు ఎండల తీవ్రత ఎలా ఉంటుందోనని జిల్లా ప్రజలు బెంబెలెత్తిపోతున్నారు. అయితే, ముందుచూపుతోనే వడదెబ్బకు చెక్ పెట్టవచ్చునని వైద్యులు చెబుతున్నారు. జగిత్యాల జిల్లాలో వేసవిలో మండిపోయే ఎండలు జిల్లా ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి. అయితే గత పక్షంలో రోజులుగా జిల్లా వాతావరణంలో భారీ మార్పులు చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం జిల్లాలో 40 డిగ్రీలకు పైగా పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జగిత్యాల జిల్లాలో అత్యధికంగా ఇటీవల మల్లాపూర్ మండలంలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కావడం విశేషం.

**వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు అవసరం**

జిల్లాలో వేసవికాలం సందర్భంగా పగటి ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రతియేటా వడదెబ్బ బారీన పడి కొన్ని ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. అసలు వేసవి ప్రారంభానికి ముందే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి వడదెబ్బ భారీన పడితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అధికారులు అవగాహన కల్పించాల్సి ఉంది. కానీ ఈ దిశగా చర్యలు చేపట్టినట్లే కనిపించడం లేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా జిల్లా అధికారుల తీరు మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామాల్లో ఉపాధి కూలీలు, రైతులు, దినసరి కూలీలు వడదెబ్బ బారీన పడే ప్రమాదం కనిపిస్తుంది. అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

**ఎండ తీవ్రతను గుర్తించడం ఇలా..**

జిల్లాలో పెరిగిపోతున్న ఎండల తీవ్రతకు వడదెబ్బ బారీన పడితే గుర్తించడం తేలిక గానే తెలిసిపోతుంది. శరీరంలో ఎల్లప్పుడు ఐదు లీటర్ల మేర నీటి శాతం ఉండాలి. అన్ని జీవ క్రీయలకు ఇది ఎంతో ప్రధానమని వైద్యులు చెబుతున్నారు. శరీర ఉష్ణోగ్రతలు 37 డిగ్రీలకు మించినప్పుడు శరీరం ఎండ ప్రభావానికి లోనైనట్లు గుర్తించవచ్చు. ఎండలో పని చేసినప్పుడు విపరీతమైన చెమట బయటకు రావడం కనిపిస్తుంది. ఫలితంగా తలనొప్పి, తల తిరగడం, తీవ్రమైన జ్వరం రావడం, వాంతులు, విరేచనాలు కావడం, అపస్మారకస్థితిలోకి వెళ్లి పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని వైద్యులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా ఇలాంటి పరిస్థితుల్లోనే వడదెబ్బ బారిన పడినట్లు గుర్తించి.. తగిన చికిత్సలు అందించి, జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం బారీ నుంచి బయటపడే అవకాశం ఉందంటున్నారు. ప్రథమ చికిత్స అనంతరం.. ఏదైనా ఇబ్బందిగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

**అప్రమత్తతే శ్రీరామరక్ష**

ప్రస్తుత ఏడాది ఎండలు తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. తీవ్ర ఎండల కారణంగా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎండల తీవ్రతకు శరీరం అలసిపోతుంది. కావునా ఆరోగ్య రీత్య తగు శ్రద్దలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వైద్యులు పేర్కొంటున్నారు. ఎక్కువగా మట్టికుండలోని నీళ్ళు త్రాగడం, చల్లదనం కోసం మజ్జిగా, పండ్ల రసాలు, కొబ్బరినీళ్ళు, నిమ్మరసం, రాగి జావ, ఫలుదా లాంటివి ఎక్కువగా త్రాగడం వలన ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుంది. ఎండ నుంచి కొంత ఉపశమనం లభిస్తుంది. మసాలాకు సంబంధించిన ఆహార పదార్ధాలు, వేపుళ్ళు, పచ్చళ్ళు, ఎక్కువ ఆయిల్ ఫుడ్ కలిగిన ఆహార పదార్ధాలు తినకూడదు. నీళ్ళ సౌకర్యం ఉన్నవారు తప్పకుండా రెండు పూటల స్నానం చేయండి. అన్నిరకాల వయస్సు గల వారు ఎక్కువ కాటన్ దుస్తులు వాడండి. తెల్లని రంగు కల్గినవి, తేలిక రంగులు గల కాటన్ బట్టలు ధరిస్తే వేసవిలో ఉష్ణ తాపం నుండి ఉపశమనం లభిస్తుంది. శారీరక తాపం తగ్గుతుంది. చిన్నపిల్లలకు మీరు ఉండే ఇంటి ఉష్ణోగ్రత తీవ్రతను బట్టి తడి గుడ్డతో తుడిచి బట్టలు మార్చండి. ఎవరైనా సరే ముదురు రంగు దుస్తులు వేయకపోవడం ఉత్తమం. అత్యవసరమైతే తప్ప ఎండలో బయటికి వెళ్లకుండా ఉండడమే మంచిది.

**వడదెబ్బ నివారణకు అవగాహన కరువు**

వేసవి పరిస్థితులను తట్టుకునే విధంగా అధికారులు ముందస్తుగా ప్రజల్లో అవగాహన కల్పించాల్సి ఉంటుంది. కానీ వేసవికాలం ప్రారంభమై రోజులు గడుస్తున్నా.. జిల్లాలో ఎక్కడ అవగాహన కార్యక్రమాలను నిర్వహించిన దాఖలాలు కనిపించడం లేదు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అలాగే ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో సరైన సౌకర్యాలను కల్పించి అవగాహన కల్పించేలా కార్యక్రమాలను చేపట్టాలి. వేసవి పరిస్థితులకు అనుగుణంగా వైద్య సిబ్బందిని అప్రమత్తం చేస్తూ.. అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలి. కానీ జిల్లా అధికారులు సమ్మర్ యాక్షన్ ప్లానన్ సిద్ధం చేస్తున్నా.. క్షేత్ర స్థాయిలో అమలు చేయడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇకనైనా జిల్లా అధికారులు అప్రమత్తమైతేనే వడదెబ్బ నుంచి ప్రజలకు విముక్తి లభిస్తుందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**ప్రజలు జాగ్రత్తలు పాటించాలి**

**డాక్టర్ చిట్నేని రఘు, ప్రముఖ వైద్యులు, మెట్ పల్లి**



రోజురోజుకు పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ప్రజలు ఎండలో తిరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండ తీవ్రంగా ఉన్న సమయంలో అత్యవసరమైతే తప్పితే అనవసరంగా బయట తిరగకూడదు. వడగాలులు వీస్తున్న సందర్భంగా ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశాలున్నాయి. వేసవి కాలం పూర్తయ్యే వరకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు సూచనలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. డిహైడ్రేషన్ కు గురికాకుండా మంచినీటిని ఎక్కువగా తీసుకోవడంతో పాటు ఓఆర్ఎస్ వంటి ద్రావణాలు స్వీకరించాలి.



# మెదక్ పార్లమెంటు అభ్యర్థి

**నీలం మధుతో న్యాయవాది పిట్టల భూమేష్ భేటీ**

సిరిసిల్ల, ఏప్రిల్ 5, (ప్రజాజ్యోతి): మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న నీలం మధు, శుక్రవారం రాజన్న సిరిసిల్లకు చెందిన ప్రముఖ న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం న్యాయ సలహాదారు పిట్టల భూమేష్ ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర, సంఘం యొక్క రాజకీయ పరిణామాలపై నీలం మధు వారితో చర్చించారు. అనంతరం పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ను కలిసి, ఆత్మీయ సన్మానం చేశారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుక



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణములో భారత స్వాతంత్ర సమరయోధుడు, దళిత జన బంధువు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతినీ జాతీయం బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షులు నల్ల వెంకటేశ్వర్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోమ్మెల శంఖర్, కోరుట్ల పట్టణ అధ్యక్షులు బాలే అజయ్, మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు మాచర్ల సదానందం, బాస నర్సింగరావు, మారంపెల్లి నాగరాజు, శ్రీకాంత్, ఆర్మూర్ రంజిత్, జిందం ప్రతాప్, తుమ్మనపెల్లి రాజు, బండి నాగరాజు, బందిల కృష్ణమూర్తి, గంగోని సురేష్ లతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి) : బడుగు బలహీన వర్గాల కు బాబు జగ్జీవన్ రాం ఒక ఆశాజ్యోతి గా నిలిచారని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పుప్పాల లింబాద్రి, తునికి వేణు గోపాల్ లు అన్నారు. శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా మెట్ పల్లి కోర్టులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఫోటోకి పూలమాల వేసి ఘనంగానివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈనాటి పేద ప్రజలకి, సమాజానికి కూడా బాబూ జగ్జీవన్ చేసిన సేవలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎలుముల రాంబాబు సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, వడ్డేపల్లి శ్రీనివాస్, దయ్యా రాజారాం, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఒజ్జెల శ్రీనివాస్, న్యాయవాదులు బక్కురి రమేష్, మగ్గిడి హరిభూషన్, మన్నె గంగాధర్, మగ్గిడి నర్సయ్య, బత్తుల దీక్షిత్, ఇల్లేందుల రమేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్వర్గీయ కొమిరెడ్డి రాములుకు**

# ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి) : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , బీదల నాయకుడు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొమిరెడ్డి రాములు మొదటి వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు తో పాటు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శుక్రవారం మెట్ పల్లి లోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం పట్టణ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్ మాట్లాడారు... కొమిరెడ్డి రాములు ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టి. విద్యార్థి దశ నుండే ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించాడని, ఒక బీసీ బిడ్డగా బడుగు బలహీన వర్గాల నుండి ఒక బలమైన నాయకుడిగా ఎదిగాడని అన్నారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదిగా చట్టసభల గురించి సంపూర్ణ అవగాహన ఉన్న ఆయన, ఉమ్మడి రాష్ట్రంలో అనేక ప్రాంతాల నుండితననుఆశ్రయించిన ఎంతోమందికి న్యాయం చేశారని గుర్తు చేశారు. తన రాజకీయ జీవితంలో అన్ని రంగాలలో వెనుకబడిన బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన శాసనసభ్యులు కొనసాగిన కాలంలో అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చే ఎన్నో పథకాలు అమలుపరిచి ప్రజలకు లబ్ధి చేకూర్చేలా కృషి చేశారని కొనియాడారు. సెంట్రల్ లైటింగ్ నిర్మాణం పట్టణంలో ఫిల్టర్ బెడ్ నిర్మాణం, ఈ సేవ కేంద్రాలతో పాటు మెట్ ప ల్లి పట్టణ మున్సిపల్ భవన నిర్మాణం, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, గంగనాల ప్రాజెక్టు, బాదనకుర్తి వంతెన నిర్మాణం ఆయన హాయంలోని జరిగాయని గుర్తు చేశారు. సుమారు 1000 ఎకరాల భూ పంపిణీ చేశారని, వ్యవసాయానికి కరెంటు కొరత లేకుండా నియోజకవర్గంలో సబ్ స్టేషన్ ల నిర్మాణం జరిపారని, ఇందిరమ్మ పథకం కింద గూడు లేని ఎందరికో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నీడ కల్పించారని అన్నారు. ఈ ప్రాంతంలో బాల్య వివాహాల సామాజిక నిర్మూలనలో కీలకపాత్ర పోషించారని, ఎన్కౌంటర్ హత్యలకు ఎదురొడ్డి పోరాడి, ఎందరో అభాగ్యులకు బతుకుబాగ్యం కల్పించారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రైల్వే, కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి సింగరేణి, మరియు అనేక బ్యాంకులకు స్టాండింగ్ కౌన్సిల్ గా కొనసాగారని అన్నారు. నిరక్షరాస్యతను నిర్మూలించి అక్షరాస్యతను పెంపొందించడంలో భాగంగా తండాలు, పల్లెలు, మొదలుకొని పట్టణాల వరకు బడులు ,స్కూళ్లు, కళాశాలలు



నిర్మించారని, బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్య బోధన అందించే లక్ష్యంతో బ్యాక్ గ్రౌండ్ ఇంగ్లీష్ బోధన ఏర్పాటు చేశారని, ఈరోజు విద్యార్థులు తెలుగులో మాట్లాడినంత సరళంగా ఇంగ్లీషులో మాట్లాడడం ఆయన చేసిన కృషి ఫలితమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ఎన్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పట్టణ కౌన్సిలర్ యమారాజయ్య, న్యాయవాదులు సురభి అశోక్, వెలుముల రాంబాబు, సంగు గంగాధర్, కంతి హరి కుమార్,,బత్తుల ప్రసాద్, బాసెట్టి హరీష్, జట్టి లక్ష్మణ్ తిరుపతి రెడ్డి, పెంట ప్రణయ్, బర్ల వంశీ, ఎల్లేష్, దోనోజు వెంకటేష్, చిదుకు కృష్ణ, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మహ్మద్ నసీర్, సురభి కిషన్, వంగ వేణు, బోయిన హనుమాన్లు, శంకర్ రెడ్డి, పి ఎస్ రెడ్డి, షేర్ రాజు, షేర్ భరత్, లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఇల్లందకుంట మండల కాంగ్రెస్ నాయకులు**

జమ్మికుంట,ఏప్రిల్5( ప్రజా జ్యోతి): భారతదేశంలోని షెడ్యూల్ కులాల,అణగారిన వర్గాల హక్కులతో పాటు అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు..ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ దేశ మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచే అసమానతలు అవమానాలు ఎన్నో ఎదుర్కొని వాటికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిన దళితరత్నం బాబు జగ్జీవన్ రావు అని అన్నారు.. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం దళిత సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసి దళితులందరికీ విముక్తి కలిగించడానికి నిత్యం పోరాటం చేసిన దళిత



మేధావి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నం ప్రవీణ్ తెలిపారు.. 27 ఏళ్ల వయసు లొనే ఎమ్మెల్యేగా చట్టసభల్లో అడుగుపెట్టి అంచలంచెలుగా ఎదుగుతూ అనేక పదవులు చేపట్టి ఎమ్మెల్యే నుంచి ఉప ప్రధానమంత్రి వరకు దేశానికి గొప్ప సేవలందించిన చిరస్మరణీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని గుర్తు చేశారు.. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి ,వంగ రామకృష్ణ మాట్లాడుతూ దాదాపు 50 సంవత్సరాలు పార్లమెంటేరియన్ గా పనిచేసి ప్రపంచ రికార్డు తన సొంతం చేసుకున్న గొప్ప నాయకుడు ఈ ప్రపంచంలో బాబు జగజీవన్ రావు ఆ గౌరవం దక్కిందని అన్నారు..అసమానతలు రూపు మాపడంలో సమన్యాయం కోసం జనమందరినీ చైతన్య పరుస్తూ అనేక సంస్కరణలు తీసుకొచ్చి సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ వారి ఆలోచనలు మేదోశక్తి ఇప్పటి విద్యార్థులు యువకులు ఆచరించి సమ సమాజ బాగు కోసం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం దోహదపడాలని పాటుపడాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది కుమార్, వంగ రామకృష్ణ, మేకల సురేష్, రాజేశం, సంతోష్, రఘు బాబు, కుమార్, అజయ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

**బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించిన జువ్వాడి బ్రదర్స్**

కోరుట్ల ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి: బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5న బీహార్ లోని చంద్వా గ్రామంలో జన్మించారనీ, భారతదేశ నాలుగవ ఉప ప్రధానిగా పనిచేశారని వారు గుర్తు చేశారు. అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెషనల్ క్లాసెస్ అనే సంస్థను స్థాపించి కీలకపాత్ర పోషించారనీ, దేశ హరిత విప్లవం విజయవంతంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. భారత రాజ్యాంగంలో ప్రతిష్టాత్మకమైన సామాజిక న్యాయ సూత్రాల ప్రాముఖ్యతపై అధిక ప్రాధాన్యత ఇచ్చినరని, కొద్ది మందిలో బాబు జగ్జీవన్ రామ్ ఒకరని వారి సేవలను కొనియాడారని తెలిపారు. ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్ కౌన్సిలర్లు ఎంబరి నాగభూషణం మోర్తాడు లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెదలు సత్యనారాయణ నాయకులు ఆడెపు మధు శ్రీరాములు అమరేందర్ మ్యాకల నర్సయ్య పేట భాస్కర్ నేమూరి భూమయ్య తునుకి సాయి చిలువేరి విజయ్ తెడ్డు విజయ్ చెట్ పల్లి లక్ష్మణ్ పసుల కృష్ణ ప్రసాద్ ఓలెపు రాజేష్ దండిక కిషోర్ చిట్యాల అశోక్ చిట్యాల సందీప్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిన్నీ ఘనంగా సన్మానించిన లేబర్ సంఘం సభ్యులు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పుప్పాల లింబాద్రి ని శుక్రవారం సెంట్రింగ్ లేబర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా అధ్యక్షుడు లింబాద్రి మాట్లాడుతూ కార్మికుల కోసం ఉచితంగా న్యాయ సలహాలు సహాయం చేస్తానని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి తెలిపారు. ప్రజా ప్రతినిధులతో మాట్లాడి రుణాల కొరకు డబ్బులు వచ్చేటట్లు చేస్తానని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కొరకు పది లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు పోట్ట రాజేందర్ నాయకులు ప్రసాద్, ప్రదీప్, విజయ్, రాజ్ కుమార్, నరసయ్య, రాజన్న లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**




కోరుట్ల ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి: భారతదేశంలో పేరెన్నికదన్న ఆదర్శ వాదులలో ఒకడు జగ్జీవన్ రాముని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక దర్శనికుడని కొనియాడారు.దేశంలో సామాజిక న్యాయ సాధనకు కృషి చేసిన వ్యక్తి గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.

## రాజ్యాంగ రక్షణ యాత్రకు తరలివెళ్లిన మాల మహానాడు నాయకులు




కాల్వ శ్రీరాంపూర్ ,( ప్రజా జ్యోతి), ఏప్రిల్ 5 కాల్వ శ్రీరాంపూర్ మండలం నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టిన రాజ్యాంగ రక్షణ యాత్రకు 10 ద్విచక్ర వాహనాల్లో 20 మంది మాలమహానాడు నాయకులు శుక్రవారం రోజున తరలి వెళ్లారు వెళ్లిన వారిలోమాల మహానాడు మండల కన్వీనర్ కాసర్ల సాంబశివరావునాయకులుచెవుల రాజమల్లు నక్క రమేష్ మాదాసి చందర్ గీస రాజయ్య దూస సదయ్య దూస రాజయ్యదాసరి రమేష్ చెవుల రాజయ్యమాల మహానాడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే చొరవతోనే వరద కాల్వకు నీరు

**ఉమ్మడి కరీంనగర్ డీసీసీ మెంబర్ చెదలు సత్యనారాయణ**



కథలాపూర్, ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి): ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎస్సారెస్పీ వరద కాల్వకు నీటిని విడుదల చేసి రైతులు నష్టపోకుండా చొరవతీసుకున్నారని ఉమ్మడి కరీంనగర్ డీసీసీ మెంబర్ చెదలు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని పెగ్గెర్లలో వరద కాల్వ ప్రాంత రైతుల పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులో నీరు లేకున్నా పై భాగంలో రెగ్యులేటర్ల ద్వారా అక్కడి ప్రాంత రైతులు నిలిపివేయగా ఆ ప్రాంత రైతులతో నాయకులు, అధికారులతో చర్చలు జరిపి ఇక్కడి ప్రాంతంలో రైతులకు నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి ఉంది అని చెప్పి వారిని ఒప్పించి ఈ ప్రాంత రైతుల పంట పొలాలకు మూడు దఫాలుగా నీటిని విడుదల చేయించారని అన్నారు. ఈ సందర్భంగా రైతుల పంటపొలాల సాగునీటి కొరకు కృషి చేసిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాసుకు ఇక్కడి ప్రాంత రైతులు రుణపడి ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారంగానే పంట నష్టం వాటిల్లితే కాంగ్రెస్ ప్రభుత్వం బాధితులకు రూ. పదివేల రూపాయల నష్టపరిహారం చెల్లిస్తుందని తెలిపారు. రైతులు అధైర్య పడద్దని అన్నారు. కార్యక్రమంలో పాలిటెక్ గంగారం శ్రీనివాస్, అంజయ్య, లవ కుమార్ తదితరులు రైతులు పాల్గొన్నారు.

# అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం

**అస్తవ్యస్తంగా వ్యవసాయ రంగం**
**రైతు నిరసన దీక్షను నేడు**
**బి ఆర్ ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల**




గోదావరిఖని, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) అబద్దాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని బిఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ,మాజీ ఎమ్మెల్యే,పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆరోపించారు. శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో పరిపాలన అల్లకల్లోలంగా ఉందని ,వ్యవసాయ రంగం అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని,అవకాశం ఉన్నప్పటికీ పంటలకు నీరు అందించలేకపోతుందని మండిపడ్డారు. పంటలు ఎండిపోతుంటే కనీసం నీళ్లు కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల తమ పరిపాలనలో ఒక్క ఎకరా పంట కూడా ఎండిపోలేదని గుర్తు చేశారు. పెన్షన్ పై ఆధారపడి జీవించే వారే ఎక్కువ మంది ఉన్నప్పటికీ ప్రభుత్వం దయ లేకుండా వ్యవహరిస్తుందని ఆక్షేపించారు. రైతులు రుణాలు చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు వేధిస్తున్నారని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంటలకు నీరు అందించాలని, రైతు భీమా, రైతు బంధు ,నిరుద్యోగ భృతి, క్వింటాలకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు దీనిలో భాగంగానే నియోజకవర్గాలలో నిరసన దీక్షలు చేపట్టనున్నట్లు చెప్పారు. శనివారం గోదావరిఖని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రైతు నిరసన దీక్ష చేపడుతున్నట్లు వారు తెలిపారు నియోజకవర్గంలోని టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ దీక్షలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు విలేకరుల ఈ సమావేశంలో నాయకులు గోపు ఐలయ్య యాదవ్ ,నడిపెల్లి మురళీధర్ రావు, పెంట రాజేష్ ,అచ్చ వేణు ,నూతి తిరుపతి, ఆడప శ్రీనివాస్ , కృష్ణవేణి ,కవిత సరోజన పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ప్రజలకు ఎం చేశారని**
**బిజెపి నాయకులు ఓట్లు అడుగుతున్నారు**
**జీవన్ రెడ్డిపై అవాకులు చవాకులు మానుకోవాలని బిజెపి నాయకులకు హెచ్చరిక**
**ప్రభుత్వ విప్ ధర్మపురి**
**ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





జగిత్యాల, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి): జగిత్యాలలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ బాబు జగ్జివన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నివాళులు అర్పించారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారని అయన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జగ్జీవన్ రాం కూతురు మీరా కుమారి కీలక పాత్ర పోషించారనీ గుర్తు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి పై బోగ శ్రావణి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. జగిత్యాల అభివృద్ధికి బాటలు వేసింది జీవన్ రెడ్డిని ఎం చేశారని శ్రావణి ప్రశ్నించడంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ దుర్గయ్య మాట్లాడుతూ శ్రావణి ఛైర్పర్సన్ గా ఉన్నప్పుడు రెండు సార్లు ఏసీబీ దాడులు జరిగాయనే విషయం మరిచిపోవద్దని గుర్తు చేశారు. కరోనా కాలంలో పీపీఈ కిట్లలో 6 లక్షలు అవినీతికి పాల్పడ్డారనీ ఆరోపించారు. శ్రావణి తన స్థాయినీ గుర్తెరిగి మాట్లాడాలని జీవన్ రెడ్డినీ విమర్శించే స్థాయి నిది కాదని మండిపడ్డారు. జీవన్ రెడ్డినీ మరోమారు విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బిజెపి రైతులకు ఎం చేసిందని షుగర్ ఫ్యాక్టరీ ఎందుకు పునః ప్రారంభించలేదని అరవింద్ ఐదేళ్లలో చేసిన అభివృద్ధి చూపి ఓట్లు అడుగాలని కాగితాల్లోనే పసుపు బోర్డు చూపెడుతూ ఓట్లు అడుగడం చేతగానితనానికి నిదర్శనమని విమర్శించారు. ఢిల్లీ సరిహద్దుల్లో నల్ల చట్టాలు ఉప సంహరించాలని రైతులు ధర్నా చేస్తే మోడీ 750 మంది రైతులను పొట్టన బెట్టుకున్నారనీ గుర్తు చేశారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఒక వర్గానికి ప్రాతినిద్యం వహించినట్లుగా బిజెపి నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. జగిత్యాలలో రామాలయం నిర్మాణం హనుమాన్ అలయాల అభివృద్ధికి కృషి చేసింది జీవన్ రెడ్డి అనే విషయం మరిచిపోవద్దని తెలిపారు. జీవన్ రెడ్డికి మద్దతుగా నిజామాబాద్ పార్లమెంట్ ప్రజలు జీవన్ రెడ్డినీ ఆశీర్వదించి ఎంపీ గా గెలిపించాలని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరి నాగభూషణం, విజయలక్ష్మి, బండ శంకర్, గాజుల రాజేందర్, మాంకాలి రాజన్న, కొత్త మోహన్, గుంటీ జగదీశ్వర్, గుండ మధు పాల్గొన్నారు.

# అండగా నిలువండి అభివృద్ధి చేసి చూపిస్తా

**కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్**
**బీజేపీ నాయకులు యువకులు**
**జీవన్ రెడ్డికి హనుమాన్ దీక్షాపరుల మద్దతు**
**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



జగిత్యాల రూరల్, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి): జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామంలో బీఆర్ఎస్ బీజేపీ నాయకులు నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ బీజేపీ పార్టీలకు చెందిన 100 మంది నాయకులు యువకులు చెట్పల్లి సత్తయ్య చెట్పల్లి గంగారెడ్డి పాలెపు గంగన్న సిరిపురపు రాకేశ్ ఎండీ రఫీ కోల రాజన్న నారాయణ వేల్పు రాములు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జీవన్రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా చల్గల్ గ్రామంతో విడదీయరాని అనుబంధం ఉందని గ్రామీణ ప్రజలకు సేవల చేయడంలో తృప్తి ఉందని ఉచిత విద్యుత్ అందిస్తూ పండించిన పంటకు మద్దతు కల్పించడంలో రైతులకు అండగా నిలిచానని గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో చలిగల్ లో 25 ఎకరాలు కేటాయించి మామిడి మార్కెట్ ఏర్పాటు చేశామన్నారు. స్థానికంగా ఉపాధి కల్పించామన్నారు. చలిగల్ గ్రామ అభివృద్ధికి ఆది నుండి కృషి చేస్తున్నాని ఇటీవల ముదగంపల్లి నుండి చెర్లపల్లికి సీసీ రోడ్డు వేయించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రారంభించిన చక్కర కర్మాగారం గత ప్రభుత్వాలు ప్రైవేటీకరణ చేశారని అన్నారు. వరికి ప్రత్యామ్నయంగా రైతులకు అండగా నిలిచేందుకు చక్కర కర్మాగారం పునఃరుద్దరిస్తామన్నారు. స్థానికంగా ఉపాధి కరువై గల్ఫ్ బాట పడుతున్నారని వారి సంక్షేమం కోసం గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేస్తామని జీవన్రెడ్డి హామీ ఇచ్చారు. అకాల మరణం చెందిన కార్మికుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు 5 లక్షల సాయం అందించడంతో పాటు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. హనుమాన్ దీక్షాపరులు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్రెడ్డిని కలిసి మద్దతు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో హనుమాన్ భక్తులు జీవన్రెడ్డి వెంట ఉంటామని భరోసానిచ్చారు. హనుమాన్ దీక్షాపరులు మద్దతు తెలుపడంపై జీవన్రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అండగా నిలువాలని జీవన్రెడ్డి హనుమాన్ దీక్షాపరులను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మంగలారపు మహేష్, పార్టీ అధ్యక్షుడు జున్ను రాజేందర్, పాక్స్ వైస్ చైర్మన్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.




## పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి

**ఎంఆర్‌పి ఎస్ జిల్లా శరత్**

గోదావరిఖని, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని ఎంఆర్పిఎస్ పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి కల్వల శరత్ స్పష్టం చేశారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లోజరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో రెడ్లు, మాలల రాజ్యం నడుస్తుందని ఆరోపించారు. 17 ఎంపీ స్థానాలకు గాను కేవలం మూడు స్థానాలు మాలలకు కేటాయించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుటుంబ పాలనను ప్రోత్సహిస్తుందని, దీనిలోని భాగంగానే ఇప్పటికే ప్రజాప్రతినిధులుగా ఉన్న వారి కుటుంబ సభ్యులకు ఎంపీ టికెట్లు కేటాయించారన్నారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో మాదిగ ఓటర్లు ఎక్కువగా ఉన్నప్పటికీ మాల సామాజిక వర్గానికి కేటాయించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. చెన్నూరు ఎమ్మెల్యేగా గడ్డం వివేకానంద, బెల్లంపల్లి ఎమ్మెల్యేగా గడ్డం వినోద్ ఇద్దరు ఒకే కుటుంబానికి చెందినవారు ఉన్నప్పటికీ మళ్లీ ఇప్పుడు పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ టికెట్ గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీకృష్ణకు ఇవ్వడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి మాదిగలకు అన్యాయం చేస్తూనే ఉందన్నారు. ఎన్నికలలో తాము ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుదామని హెచ్చరించారు బిజెపి అభ్యర్థి నీ భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తేల్చి చెప్పారు .విలేకరుల ఈ సమావేశంలో నాయకులు దశరథ్,రాజయ్య ,గద్దల అనిల్ కుమార్, ఏలూరి రాంబాబు కొమరయ్య పాల్గొన్నారు.

## రేపు సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**పూర్వ విద్యార్థి పరిషత్ ప్రతి నిధులు సంజయ్,నాగరాజు**



గోదావరిఖని, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) గోదావరిఖని శారద నగర్ సరస్వతి శిశు మందిర్ లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థి పరిషత్ ప్రతినిధులు సంజయ్ కీర్తి నాగరాజ్ తెలిపారు శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రారంభించిన సంవత్సరం 1986 నుంచి 2015 చదువుకున్న విద్యార్థులు అందరూ ఈ సమ్మేళనానికి హాజరు అవుతున్నట్లు తెలిపారు. సుమారు 1800 మంది విద్యార్థులు విద్యభ్యాసించారన్నారని, విద్యాబుద్ధులు నేర్పిన ఆచార్యులకు గౌరవించుకోవడం, గత స్మృతులను నెమరు వే సుకొని, పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమానికి సంఘటన మంత్రి లింగం సుధాకర్ రావు ల సూర్యనారాయణ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యల హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. విలేకరు ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు కిరణ్ కుమార్,విజయ్, ఇల్లందుల శ్రీనివాస్, సామర్ల రాజు ,ఎల్లయ్య ,గోటిక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పేదల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్

కథలాపూర్, ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి): పేదల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అంబేద్కర్ మాదిగ యువజన సంఘం నాయకులన్నారు. శుక్రవారం జగ్జీవన్ రామ్ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మోహన్, నక్క భారత్, అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, నక్క రోషన్, మొలిగే శ్రీనివాస్, సుదర్శన్, బొడ్డు మురళి, నక్క భరత్, సునీల్, హరీష్ లు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవాలని దీక్ష

ఇల్లంతకుంట ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సక్కపేట గ్రామంలో ఆయన నివాసంలో రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నీ అన్ని గ్రామాలలో రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు ఆరగాలం కష్టపడి పండించిన పంటకు ఆశించిన గిట్టుబాటు ధర లభించడం లేదు మండలంలోని కొన్ని చోట్ల సరైన సమయంలో సాగునీరు అందక ఎన్నో వందల ఎకరాలు ఎండి పోయినాయి ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టం జరిగింది కాబట్టి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం తక్షణమే ఒక ఎకరాకు పదివేల రూపాయలు అందిస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కూడా స్పందించడం లేదు , భారతీయ జనతా పార్టీ మండల శాఖ పక్షాన్న మేము ఒకటే డిమాండ్ చేస్తున్నాను ఒక్కొక్క ఎకరాకు 20,000 నుండి 30 వేల వరకు ఒక్కొక్క రైతుకు పెట్టుబడి ఖర్చు అవుతుంది రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదివేల రూపాయలు ఏమాత్రం సరిపోదు కాబట్టి నష్టపోయిన రైతులకు ఒక ఎకరానికి 25 వేల రూపాయలు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నాము, యాసంగి సీజన్ వడ్లు కొనుగోలు ప్రారంభమైనందున తక్షణమే క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ప్రకటించాలి ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలని ప్రతి ఏటా ఐకెపి సెంటర్లలో తాలు తేమ తరుగు అని ఒక రైతుకు క్వింటాలుకు నాలుగు నుండి ఆరు కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారు మిల్లర్లతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినందున వెంటనే ఆ మేరకు కొనుగోలు చేపట్టేలాని డిమాండ్ చేస్తున్నాను అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పాటు కౌలు రైతులకు పదిహేను వేల రూపాయలు ఇవ్వాలని భూమిలేని రైతులకు 12 వేల రూపాయలు ఇవ్వాలి రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మండల ఇన్చార్జ్ సాయిని మల్లేశం కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు



రెండ్ల మధుసూదన్ రెడ్డి బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చింతలపల్లి శ్రీనివాస్ రెడ్డి బిజెపి మండల జనరల్ సెక్రెటరీ తిప్పారం శ్రావణ్ మండల ఉపాధ్యక్షులు చిమ్మన గొట్టి శ్రీనివాస్ భూమల అనిల్ కుమార్ మండల్ మీడియా సెల్ బూమల్ల ప్రశాంత్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి కిషన్ గౌడ నర్సక్క పేట బూత్ అధ్యక్షులు దూది సుధీర్ రెడ్డి దూది శ్రీనివాసరెడ్డి మెరుగు సాయి రెడ్డి రాంరెడ్డి నిరటి మధు దారం తిరుపతి రెడ్డి బోళ్ల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ఏప్రిల్ 5, (ప్రజాజ్యోతి): దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.శుక్రవారం వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా పార్టీలకతీతంగా ఈ ప్రాంతంలో ఉన్న నాయకులందరూ కలిసి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొనడం శుభ పరిణామం ఉన్నారు. వారు చేసిన సేవలు ఈ తరానికి ఒక స్ఫూర్తిగా నిలిచేందుకు ఈ జయంతి ఉత్సవాలు తోడ్పడుతాయని అన్నారు. ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతులు జరుపుకోవడం గొప్ప



విషయం అన్నారు..నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు. జగ్జీవన్ రామ్ ఒక గొప్ప సంఘసంస్కర్త రాజకీయవేత్త సమాజంలో అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం కులరహిత సమాజం కోసం పోరాడిన ఒక గొప్ప పోరాట యోధుడు అని అన్నారు.. వారు ఎంపీగా కేంద్ర మంత్రిగా దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమారి కూడా వారి అడుగు జాడల్లో నడుస్తూ దేశానికి సేవలు అందించారని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో వారు స్పీకర్ గా ఉండి తెలంగాణ బిల్లు పాసయ్య సమయంలో వారు ఉన్నారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో వారి ఆలోచన పూర్తిగా తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపీపీ బండ మల్లేష్ యాదవ్,ఎంపీటీసీలు వెల్మ నర్సవ్వ బాల్ రెడ్డి,రంగు వెంకటేశం,బొడ్డు రాములు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉప అధ్యక్షుడు సాంగస్వామి యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి,రూరల్ మండల అధ్యక్షుడు వకూలాభరణం శ్రీనివాస్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎడపల్లి గంగరాజు,సంఘ సభ్యులు ఎడపల్లి అనిల్,తలారి రవి ఎడపల్లి మహేష్,తలారి సురేష్ ,ఎడపల్లి నాగరాజు,మాజీ సర్పంచ్ లు అడ్డిక జైపాల్ రెడ్డి,తిరుపతి రెడ్డి,సోయనేని కరుణాకర్,నాయకులు పుల్కం రాజు, కూరగాయల కొమురయ్య,వంగపల్లి మల్లేశం, దానే కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

కరీంనగర్, ఏప్రిల్ 5, (ప్రజాజ్యోతి): స్వర్గీయ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని సివిల్ హాస్పిటల్ చౌరస్తాలోని విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. మొదట కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై, జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం పల్లి బాబు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పీసీసీ నాయకులు వైద్యుల అంజన్ కుమార్, చెర్ల పద్మలతోపాటు పలువురు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా పలు పదవులు చేపట్టి పేద బడుగు, బలహీన వర్గాల వారి కోసం జీవితాన్ని ధారపోసిన వ్యక్తి అని, ఆయన సేవలను కొనియాడుతూ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగిందని అన్నారు. జగ్జీవన్ రామ్ దళితులకు మార్గదర్శకుడిగా దిశా, దశ నిర్దేశం చేసినటువంటి వ్యక్తి అని, ఎక్కడో మారుమూల గ్రామంలో జన్మించి అంచలంచెలుగా ఎదుగుతూ ఉప ప్రధానిగా ఎదిగిన వ్యక్తి అని, నేటి యువత జగ్జీవన్ రామ్ ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్ నాయక్ ,కొరివి



అరుణ్ కుమార్,వెన్న రాజమల్లయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మంద మహేష్, దండి రవీందర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, కామరెడ్డి రామిరెడ్డి, రామిడి రాజిరెడ్డి, సముద్రాల అజయ్, బొబ్బిలి విక్టర్, వంగల విద్యాసాగర్ , జీడి రమేష్ ,ముల్కల ప్రవీణ్, సిరాజ్ హుస్సేన్, పోరండ్ల రమేష్, నెల్లి నరేష్, కుర్ర పోచయ్య, రోళ్ళ సతీష్, కుంభాల రాజకుమార్, సిరికొండ శివప్రసాద్, హస్తపురం తిరుమల,కంపెల్లి కీర్తి కుమార్, ఎస్డి అజ్మత్, మాదాసు శ్రీనివాస్, పర్వత మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.





## మానవత్వాన్ని చాటుకున్న ఎస్ఐ శ్రావణ్ కుమార్

సుల్తానాబాద్ ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి) ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన తెలుకుంట్ల హన్సిక కుటుంబ సభ్యులకి క్వింటల్ బియ్యాన్ని శుక్రవారం అందించి మానవ తన్ని చాటుకున్న సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ తో పాటు ఆటో యూనియన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు

## హ్యాండ్‌పంపులకు మరమ్మత్తులు చేయాలి

**జిల్లా కలెక్టర్ కు వినతి**



వేములవాడ, ఏప్రిల్ 5, (ప్రజాజ్యోతి): వేములవాడ నియోజకవర్గంలోని అనేక హ్యాండ్‌పంపులు పనిచేయడం లేదని జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం గుడిశె మోహన్ లేఖ రాశారు. అనేక గ్రామాల్లో హ్యాండ్‌పంపులు చిన్నపాటి లోపాల కారణంగా పనిచేయడం లేదని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రాంతాల్లో తాగు నీరు సరఫరాకు హ్యాండ్‌పంపులు ప్రధాన వనరులు అని పేర్కొన్నారు. చాలా హ్యాండ్‌పంపులు పాడైపోయాయని, మరమ్మత్తుల అవసరం ఉందని తెలిపారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పాడైపోయిన హ్యాండ్‌పంపుల వల్ల గ్రామస్తులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని మోహన్ లేఖలో పేర్కొన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని, పాడైపోయిన హ్యాండ్‌పంపులన్నింటినీ మరమ్మత్తు చేయించాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**నివాళులర్పించిన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 5, (ప్రజాజ్యోతి): బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్ కుమార్, టెక్స్టైల్ అండ్ జౌళి శాఖ ఏడీ సాగర్, డీవైఎస్ఓ రాందాస్, ఏల్డీఎమ్ మల్లికార్జున రావు, డీటీసీపీఓ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నేదూరి లక్ష్మణ్ నియామకం



సిరిసిల్ల, ఏప్రిల్ 5, (ప్రజా జ్యోతి): సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నేదూరి లక్ష్మణ్ ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, వేములవాడ శాసనసభ్యులు, విప్ ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్ లకు లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గడ్డం నరసయ్య, తుంగశివరాజు నక్క నరసయ్య, గొల్లపల్లి పరుశరాములు, కొమ్ము త్యాగరాజు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ జన జాతర సభను విజయవంతం చేయాలి

**చారిత్రాత్మకంగా తుక్కుగూడ సభ**
**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ, ఏప్రిల్ 5, (ప్రజాజ్యోతి): తుక్కుగూడలో శనివారం జరగబోయే తెలంగాణ జన జాతర సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల ముందు గత ఏడాది సెప్టెంబర్ 17న తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున విజయభేరి సభ నిర్వహించి ఆరు గ్యారెంటీలను ప్రకటించి తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి అధికారాన్ని హస్తగతం చేసుకుందని అన్నారు. శనివారం తుక్కుగూడలో నిర్వహించే జన జాతర సభ దేశానికే దిశా నిర్దేశం చేయనుందని చారిత్రాత్మకం కానుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎంత చిత్తశుద్ధి సంకల్పబలంతో అమలు చేస్తున్నాం అని, తెలంగాణ మాడల్ గా తుక్కుగూడలో ఏఐసీసీ నాయకత్వం స్పష్టమైన సందేశం ఇవ్వబోతుందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని వేములవాడ,సిరిసిల్ల నియోజకవర్గం నుండి సుమారు 6000 మందితో జన జాతర సభకు తరలి వెళ్తున్నామని అన్నారు..దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏకైక దిక్సూచి కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో దేశంలో బడుగు బలహీన వర్గాలకు,పేద ప్రజలకు అండగా ఉండేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. దేశానికి కీలకమైన లోక్ సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డమీద నుంచి కాంగ్రెస్ పార్టీ జంగ్ సైరన్ మోగించనుంది అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు ఇచ్చే భరోసాను ఈ వేదిక నుంచే విడుదల చేస్తారని.పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని సూచించారు.

# ఏప్రిల్ 8లోగా బియ్యం వేలంలో పాల్గొనుటకు ధరావత్తు డి.డి. సమర్పించాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**
**ఏప్రిల్ 10న ఉదయం 11 గంటలకు బియ్యం బహిరంగ వేలం**



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి) , ఏప్రిల్ –05: పీడీఎస్ బియ్యం వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల వారు ఒక వెయ్యి రూపాయలు తిరిగి చెల్లించబడని దరావత్తు డి.డి. నీ ఏప్రిల్ 8లోగా సమర్పించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ ప్రదేశాల్లో పౌర సరఫరాలు, రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించి అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన పిడిఎఫ్ బియ్యం జిల్లాలోని ఎంఎల్ఎస్ పాయింట్ల నందు భద్రపరచడం జరిగిందని, ఎంఎల్ఎస్ పెద్దపల్లి వద్ద 3 లక్షల 82 వేల 380 రూపాయల విలువ గల 352.38 క్వింటాళ్లు, ఎంఎల్ఎస్ సుల్తానాబాద్ వద్ద 9 లక్షల 150 రూపాయల విలువ గల 900.65 క్వింటాళ్లు, మంథని వద్ద 43 వేల రూపాయల విలువ గల 43 క్వింటాళ్ల బియ్యం భద్రపరచడం జరిగిందని, వీటిని ఏప్రిల్ 10న బహిరంగ మార్కెట్లో వేలం నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వేలంలో పాల్గొనడానికి ఆసక్తి గలవారు ఒక వెయ్యి రూపాయలు తిరిగి చెల్లించబడని ధరావత్తుతో సీల్డ్ కవర్లో ఏప్రిల్ 8 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని, బహిరంగ వేలంలో ఎక్కువ పాట పాడి అర్హత పొందిన వారికి, వేలం మొత్తం పైకం చెల్లించిన తదుపరి సరుకు స్వాధీనం చేయబడుతుందని, వేలం జరుపుటకు ముందు రోజులలో సరుకును పరిశీలించుకొనుటకు అనుమతించ బడుతుందని, ఏప్రిల్ 10న ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో వేలం నిర్వహించడం జరుగుతుందని శ్యామ్ ప్రసాద్ లాల్ ఆ ప్రకటనలో తెలిపారు.

# బిజెపి మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో రైతు దీక్ష కార్యక్రమం



ముస్తాబాద్ ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు మెర్గు అంజాగౌడ్ ఆధ్వర్యంలో బిజెపి కార్యాలయంలో రైతు దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడగండ్ల వానల వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని,నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని,అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పినటువంటి ఎకరానికి 15వేల రైతు భరోసాను కూడా చెల్లించాలని అన్నారు.రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలన్నారు.వడ్ల కొనుగోలులో తాలు,తరుగు లేకుండా కొనాలని,క్వింటల్ కు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం కాధని నష్టపోయిన ప్రతి ఒక్క రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని, లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మెర్గు అంజాగౌడ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వరి వెంకటేష్,పట్టణ అధ్యక్షులు మెంగని మహేందర్,సీనియర్ నాయకులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,మీస సంజీవ్,ఎల్ల గిరిధర్ రెడ్డి,చిట్నేని శ్రీనివాసరావు, కుడుకల జనార్ధన్ యాదవ్, బాల్ రెడ్డి,రమేష్ రెడ్డి,ఎదునూరి గోపి,రమేష్ గౌడ్,తిరుపతియాదవ్,ప్రభాకర్ రెడ్డి,చీకోటి మహేష్ మరియు రైతులు పాల్గొన్నారు.



## జీ దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

జమ్మికుంట, ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి): దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జమ్మికుంట జడ్పిటిసి కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యామ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన మహోన్నత వ్యక్తి అని, అతను బాబూజీగా ప్రసిద్ధుడు అని అన్నారు... భారత పార్లమెంటులో దాదాపు నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడని గుర్తు చేశారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడని,ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడని అన్నారు... ఈ కార్యక్రమంలో జగ్గయ్యపల్లి మాజీ ఉపసర్పంచ్ నిమ్మల శంకర్, నాయకులు పోడేటి అనిల్, అరవింద్, రవి ,మనోజ్, క్రాంతి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# జన వికాస సేవలు అభినందనీయం

**తోకలపల్లిలో చలివేంద్రం ఏర్పాటు**

హుజూరాబాద్ / ప్రజాజ్యోతి : వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం జన వికాస ఆధ్వర్యంలో జల దానం చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జన వికాస నిర్వాహకులు తెలిపారు. హుజూరాబాద్ మండలం చెల్పూర్ తోకలపల్లి గ్రామం ప్రధాన రహదారిలోని ఎస్ బీ ఐ బ్యాంకు ఆవరణలో జన వికాస ఆధ్వర్యంలో గుజ్జ సరిత శ్రీనివాస్ రెడ్డి, అంబాల కుమారస్వామిలు శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మండల ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల సంఘం అధ్యక్షులు పంజాల తిరుపతి మాట్లాడుతూ... వేసవి కాలం దృష్ట్యా ప్రయాణికులు, బాటసారుల దాహార్తిని తీర్చడం కోసం చల్లని నీరును అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రజలు ఏవైన అవసరాలు ఉంటే తప్ప బయటకు రావద్దన్నారు. ఎండలో ప్రయాణిస్తున్న ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు సేవలందించాలనే మంచి ఉద్దేశ్యంతో జన వికాస ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా కో ఆర్డినేటర్స్ ఖాజాబీ, లీలావతి, రజిత, సరోజన, లావణ్య, సుల్తానా, జయబునిస, మహిళలు పాల్గొన్నారు.




## చలివేంద్రమును ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ టి. మోహన్

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి) : తీవ్ర ఎండల దృష్ట్యా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ల ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణం లో ప్రజలకు తాగునీరు అందించే విధంగా చలివేంద్రాలను శుక్రవారం మెట్ పల్లి పురపాలక సంఘం కమిషనర్ టి.మోహన్ ప్రారంభించారు..ఈ కార్యక్రమం లో ఇంఛార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ టిపిఓ రాజేంద్రప్రసాద్,ముజీబ్ మెప్మ టీఎంసీ సోమిడి శివ, వాల్గోట్ నరేష్, నిజాం అశోక్ జుబేర్ షకీల్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## శాంతిస్వరూప్ మరణం బాధాకరం

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**

జ్యోతి నగర్, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ 5: తొలి తెలుగు న్యూస్ రీడర్ గా తెలుగు ప్రజలందరికీ సుపరిచితులైన శాంతిస్వరూప్ మరణం బాధాకరమని సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో శాంతి స్వరూప్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం నగేష్ మాట్లాడుతూ శాంతిస్వరూప్ 1983 నుంచి న్యూస్ రీడర్ గా తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు దూరదర్శన్ ద్వారా ఆయన అందించిన సేవలు తెలుగు రాష్ట్రాల ప్రజలకు చిరస్మరణీయం అని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దుర్గం నరసయ్య, పెద్దపల్లి జిల్లా సమతా సైనిక్ బల్ నాయకులు దుర్గం విశ్వనాథ్, చీదురు వసంతరావు, ముడిమడుగుల సురేష్, కమ్మగిరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**కమనీయం రవణీయంగా**

## లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో శుక్రవారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గంగాపుత్ర బెస్త ఆలయంలో కమనీయం రమణీయంగా లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణంను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమము నిర్వహించారు. పురోహితులు శేషాద్రి చారి ఆధ్వర్యంలో కళ్యాణం హోమము ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం భక్తులకు,ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవం ను పర్రె వంశీయులు, ప్రతి సంవత్సరం కల్యాణ కార్యక్రమం చేయడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్రె చిన్నయ్య ,పర్రెచిన్న రాజయ్య మచ్చ పారిశ్రామిక పట్టణ అధ్యక్షులు పర్రె శంకర్, సంతోష్ , వినోద్, సురేష్, శంకర్, గంగాధర్, రాజకుమార్, మహేష్, తేజ, సాగర్, భక్తులు పర్రెవంశ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 5 ,( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి వేడుకను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వడి కృష్ణారావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు దేశ ప్రజలు మరువరని ఆయన ఎప్పుడూ పేద బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం , మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి పట్టణ యూత్ అధ్యక్షులు జట్టి లక్ష్మణ్ ,మాజీ వైస్ చైర్మన్ కో ఆప్షన్ మార్గం గంగాధర్, పొన్నాల మాధవరెడ్డి ,చర్లపల్లి రాజేశ్వర్గౌడ్ ఎస్సీ సెల్ నాయకులు ఉల్లెందుల రమేష్ ,పుల్ల రాజా గౌడ్, కంబా సురేష్ ,కొట్టాల రవి, ఆడెపు రమణ ,షేక్ మొహమ్మద్, షకీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తుక్కు గూడ బహిరంగ సభను విజయవంతం చేయండి

**కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పీసీసీ సమన్వయకర్త సుప్రభాత రావు**




కరీంనగర్, ఏప్రిల్ 5, (ప్రజాజ్యోతి): తుక్కు గూడ సభ వేదికగా రాబోయే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టో ను విడుదల చేయనున్న సందర్భంగా 10లక్షల మందితో రేపు తుక్కు గూడలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ లోక్ సభ ఎన్నికల కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పిసిసి సమన్వయకర్త సుప్రభాత రావు శుక్రవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుప్రభాత రావు మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లీ ఖార్జున ఖర్గే, అగ్రనేతలు శ్రీమతి సోనియాగాంధీ రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ పాల్గొననున్న ఇట్టి భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ లోక్ సభ అభ్యర్థిని గెలిపించడం కోసం జిల్లా మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో మాణకొండూర్ ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ గారి నేతృత్వంలో జిల్లా కరీంనగర్ నియోజక వర్గం నుండి నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ నియోజక వర్గం నుండి 1000 మందిని తరలించడం కోసం బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నాయకత్వంలో నగరం నుండి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు రేపటి సభకు హాజరు కావడానికి కార్లు ఏర్పాటు చేయబడునని పేర్కొన్నారు. ఇట్టి సభ విజయవంతం కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయ పరుచుకొని, సభలో మన నాయకులు చేయనున్న ప్రసంగాలను, అన్ని విషయాలను, పార్టీ కార్యకర్తలు ప్రజలకు చెరవేసేందుకు కృషి చేయాలని పత్రికా ముఖంగా కోరారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావన్ నాయక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. సిరాజు హుస్సేన్, కార్యదర్శి సిరికొండ శివప్రసాద్, నాయకులు కొట్టె ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలకు హాజరైన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే





ముస్తాబాద్ ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి. మండలంలోని పోతుగల్ గ్రామంలో పెద్దమ్మ బోనాల కార్యక్రమంలో భాగంగా ముదిరాజ్ సంఘం పెద్దలు మహేందర్ రెడ్డిని ఆహ్వానించడంతో ఇట్టి కార్యక్రమానికి హాజరై పెద్దమ్మ పెద్దిరాజుల ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నానని తెలిపారు. మండల కేంద్రంలో వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు,సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తాళ్ల విజయ్ రెడ్డి, ఎన్ఎస్ యుఐ మండల నాయకులు మిడిదొడ్డి భాను, పట్టణ ఉపాధ్యక్షులు ఎద్దండి మహేందర్ రెడ్డి,పోతుగల్ గ్రామ శాఖ అధ్యక్షులు అణవేని రాజు,మామిండ్ల ఆంజనేయులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడొద్దు

**ఒక్క తడైతే పంట చేతికొచ్చేది**

**అన్నదాతల ఆవేదన**

**రైతులను పరామర్శించి ధైర్యం చెప్పిన కేసీఆర్**

**ముగ్ధుంపూర్‌లో కేసీఆర్ పిలుపు**



ప్రజా జ్యోతి కరీంనగర్ ప్రతినిధి : రైతులు ధైర్యంగా ఉండాలని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతన్నలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా రూరల్ మండలం ముగ్ధుంపూర్‌లో ఎండిపోయిన పంటలను పరిశీలించారు.. ఈ సందర్భంగా పొలాలకు నీటి సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు..రైతులు ధైర్యంగా ఉండాలని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు రైతన్నలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా రూరల్ మండలం ముగ్ధుంపూర్‌లో ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పొలాలకు నీటి సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు గులాబీ దళపతి ముందు సమస్యలు ఏకరువు పెట్టారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందవుతుందని తెలిపారు. గత సంవత్సరం నీరు సంవృద్ధిగా ఉండేదని.. వరి కోత కోసేందుకు ఇబ్బందయ్యేదని పేర్కొన్నారు. ఇప్పుడు పొలమంతా ఎండిపోయింది.. ఒకసారి వాగులోకి నీళ్లిస్తే రైతులందరు బతుకుదురని చెప్పారు. మంచినీళ్లకు కూడా గోసవుతుందని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పోయిన సంవత్సరం మండుటెండల్లో కూడా చెక్‌డ్యామ్‌లు మత్తడి పోశాయని.. ఈ సంవత్సరం చుక్కా లేకుండా అడుగంటిపోయాయని మరో రైతు తెలిపారు. స్పందించిన కేసీఆర్ రైతులకు బీఆర్ఎస్ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. రైతులు ధైర్యంగా ఉండి పోరాటం చేయాలన్నారు. రైతులకు బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని తెలిపారు.

# కాంగ్రెస్ లో మాజీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్ చేరిక

కరీంనగర్, ఎప్రిల్ 5, (ప్రజాజ్యోతి): మాజీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్ నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి సమక్షంలో, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీప దాస్ మున్షి కోడూరు సత్యనారాయణగౌడ్ కి, బిఆర్ఎస్ నేత బూస అంజయ్య యాదవ్ కి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోడూరు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్న 6 గ్యారంటీల సంక్షేమ పథకాలు, దేశ సమైక్యత కోసం సోనియా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో అఖిల భారత కాంగ్రెస్ అనుసరిస్తున్న సిద్ధాంతాలను, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటాలను గుర్తించి, కాంగ్రెస్ పార్టీతోనే ఈ దేశ అభివృద్ధి సాధ్యమని నమ్మి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు పట్ల ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్ తో పాటు ఏఐసీసీ సెక్రటరీ విష్ణునాథ్, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, రాష్ట్ర ఓబిసి సెల్ సమన్వయకర్త మద్దికుంట శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.





## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో శుక్రవారం మెట్ పల్లి పట్టణ ముస్లింల ఆధ్వర్యంలో ఇచ్చిన ఇఫ్తార్ విందులో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోయిస్ మెట్ పల్లి మైనార్టీ బి ఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ మహమ్మద్ జావిద్, మైనార్టీ నాయకులు సాదిక్, షారుక్,ఆతిఫ్, హమద్ భాయ్, సౌత్, మసీద్ ఇమాములు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ సర్వ మానవ సౌభ్రతృత్వానికి ప్రతీక

### సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి) : పవిత్ర రంజాన్ పండగ సర్వ మానవ సౌబ్రతృ త్వానికి ప్రతీక అని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు శుక్రవారం మెట్ పల్లి మండలం వేంపేట గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో నియమ నిష్టలతో రంజాన్ ఉపవాసాలు చేస్తారని,ఆధ్యాత్మికంగా పవిత్రమైన కార్యక్రమమన్నారు. ఈసందర్భంగాముస్లింలతో కలిసికృష్ణా రావు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ గోరుముంతల ప్రవీణ్ కుమార్ సురేందర్ రెడ్డి కరీం సలీం స్వామి రెడ్డి శంకర్ రెడ్డి లింగారెడ్డి ఇతర ముస్లిం పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ పోచమ్మ, నాగమ్మ

## దేవతల ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు

### అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామ ప్రజలు



జమ్మికుంట, ఏప్రిల్5( ప్రజా జ్యోతి): జమ్మికుంట మండలం లోని పెద్దంపల్లి గ్రామంలో శ్రీ పోతరాజు సహిత శ్రీ పోచమ్మ ,నాగమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి..పెద్దంపల్లి గ్రామంలో శుక్రవారం రోజు తెల్లవారుజామున వినాయక హోమం తో మొదలై ఆదివారం వనభోజనాలతో ఈ ప్రతిష్టా పన పూర్తవుతుందని అర్చకులు తెలిపారు.. ఈ కార్యక్రమం లో జమ్మికుంట మండలం ఎంపీపీ దొడ్డే మమత-దుర్గ ప్రసాద్, పెద్దంపల్లి మాజీ సర్పంచ్ ఇల్లందుల అన్నపూర్ణ , జమ్మికుంట పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ మామిడి తిరుపతిరెడ్డి, వార్డ్ నెంబర్లు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై దీక్ష వినతి పత్రం అందజేత



శంకరపట్నం, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర రైతాం గం ఎదుర్కొంటున్న పలు సమ స్యల పై బిజెపి రాష్ట్ర శాఖ ఆదే శాను సారం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నాయకులు పార్టీ కార్యాలయంలో దీక్ష చేశారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకి నష్టపరిహారం ఇవ్వాలని,24 గంటల నిరంతరాయ ఉచిత విద్యుత్ అమలు పర్చాలని,పండించిన పంటలు తుది దశలో ఉన్నందువల్ల మరొక తడికి ఎస్ ఆర్ ఎస్ పి కాలువ ద్వార సాగునీరు అంది వ్వాలని,ఇతరత్ర రైతాంగ సమస్యలని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకిచ్చిన బోనస్, రైతు భరోసా తదితర ఎన్నికల వాగ్దాలను సత్వరమే అమలుపర్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్, మండల బీజేపీ అధ్యక్షుడు ఏనుగుల అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు దాసారపు నరేందర్,కొయ్యడ అశోక్, దళిత మోర్చా అధ్యక్షులు కనకం సాగర్, ఎస్టి మోర్చా అధ్యక్షుడు బిజిలి సారయ్య,ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి సంపత్,సీనియర్ నాయకులు దొంగల రాములు, ఎల్కపల్లి సంపత్,పల్లె శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

### బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించిన జువ్వాడి బ్రదర్స్



కోరుట్ల టౌన్, ఏప్రిల్ 5 ( ప్రజాజ్యోతి )బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5న బీహార్ లోని చంద్వా గ్రామంలో జన్మించారు భారతదేశ నాలుగవ ఉప ప్రధానిగా పనిచేశారు అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెషనల్ క్లాసెస్ అనే సంస్థను స్థాపించి కీలకపాత్ర పోషించారు దేశ హరిత విప్లవం విజయవంతంలో కీలకపాత్ర పోషించారు భారత రాజ్యాంగంలో ప్రతిష్టాత్మకమైన సామాజిక న్యాయ సూత్రాల ప్రాముఖ్యతపై అధిక ప్రాధాన్యత ఇచ్చిన కొద్ది మందిలో బాబు జగ్జీవన్ రామ్ ఒకరని వారి సేవలను కొనియాడారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగో పాల్ కౌన్సిలర్లు ఎంబరి నాగభూషణం మోర్తాడు లక్ష్మీ నారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెదలు సత్యనారాయణ నాయకులు ఆడెపు మధు శ్రీరాములు అమరేందర్ మ్యాకల నర్సయ్య పేట భాస్కర్ నేమూరి భూమయ్య తునుకి సాయి చిలువేరి విజయ్ తెడ్డు విజయ్ చెట్ పల్లి లక్ష్మణ్ పసుల కృష్ణ ప్రసాద్ ఓలెపు రాజేష్ దండిక కిషోర్ చిట్యాల అశోక్ చిట్యాల సందీప్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మా నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షునిగా వెలిసోజు శ్రీధర్
### ప్రదాన కార్యదర్శిగా దొనకంటి వెంకటేశ్వర్ రావు



పెద్దపల్లి, ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 05: పాఠశా లల యాజమాన్యాల శ్రేయస్సు,విద్యా, సామాజిక పరమైన అంశాలపై నిరంతరం కృషి చేయుట,పాఠశాల యాజమాన్యాల ఐక్యతను పెంపొందించుటలో భాగంగా తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఏర్పడిందని పలువురు కరస్పాండెంట్లు,నాయకులు అన్నారు.తెలం గాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్-ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి,జిల్లా సెక్రటరీ బుచ్చిరెడ్డి ల ఆద్వర్యంలో పట్టణంలోని కాకతీయ టెక్నో పాఠశాలలో ట్రస్మా సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి పెద్దపల్లి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కాకతీయ టెక్నో పాఠశాలకు చెందిన వెలిసోజు శ్రీధర్,ప్రదాన కార్యదర్శిగా మాస్టర్ సిద్దార్థ పాఠశాలకు దొనకంటి వెంకటేశ్వర్ రావు,కోశాధికారిగా పల్లవి పాఠశాలకు చెందిన ఎలువాక శోభారాణి లను ఎకగ్రీవంగా ఎన్నుకు న్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికై అధ్యక్ష,కార్యదర్శి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించడానికి పూర్తి స్థాయిలో ప్రయత్నం చేస్తామని తెలిపారు.తమ ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండంలోని అన్ని ప్రవైట్ పాఠ శాలల కరస్పాండెంట్లు పాల్గోన్నారు.

# రైతులకు అండగా బిఆర్ఎస్ రైతు దీక్ష

### నియోజకవర్గ రైతులు తరలిరండి
### హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట,ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై చూపిస్తున్న వివక్ష పై బిఆర్ఎస్ అధ్యక్షులు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు రైతులకు మద్దతుగా శనివారం హుజురాబాద్ పట్టణంలో హుజు రాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి చేపట్టే రైతు దీక్ష కు నియోజకవర్గ రైతులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొనాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు...ఈ సందర్భంగా హుజురాబాద్ శాస నసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో గత రెండు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పై చూపుతున్న వివక్ష పై శనివారం ఉదయం 10గంటలకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద రైతు దీక్ష నిర్వహిస్తు న్నామని తెలిపారు...కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడం లేదని,రైతు బంధు వేయడం లేదని,రైతులకు ఇస్తన్న బోనస్ కూడా ఈ పంటల నుండే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు..

# అక్రమంగా కలపను పట్టుకున్న అడవి శాఖ అధికారులు

### అక్రమ కలప నిలువ ఉంచితే
### కఠిన చర్యలు తప్పవు
### డివైఆర్ఓ చంద్రమౌళి

మల్లాపూర్ ఏప్రిల్ 04,ప్రజాజ్యోతి: అక్రమంగా నిలువ ఉంచిన కలపని అటవీశాఖ అధికారులు విశ్వాసనీయ సమాచారం మేరకు పట్టుకున్న సంఘటన మల్లాపూర్ మండలంలో చోటుచేసుకుంది. అటవీ శాఖ డివైఆర్ఓ చంద్రమౌళి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ఓ కొట్టంలో అక్రమంగా కలపను నిలువ ఉంచారనే విశ్వాసనీ యత సమాచారం మేరకు దాడులు జరిపి స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు.అలాగే ఆ కొట్టానికి ఎదురుగా ఉన్న మరో కొట్టంలో అక్రమ కలపతో కలప సామాగ్రి తయారు చేస్తున్న అక్రమ కలపని పట్టుకున్నట్లు వివరించారు.ఈమె రకు డివైఆర్ఓ చంద్రమౌళి మాట్లాడుతూ అక్రమంగా కలపను తరలించిన,విక్రయి నచ్చిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టుకున్న కలప సుమారు రూ.20 వేల వరకు విలువ ఉంటుందని వివరించారు. స్వాధీనపరచుకున్న అక్రమ కలపని రాయికల్ రేంజ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ దాడులలో ఇంచార్జ్ బీట్ ఆఫీసర్ అగుల్ల విజయ,బిట్ ఆఫీసర్ వసీం తదితరులు పాల్గొన్నారు.





## ఇఫ్తార్ విందు సోదర భావాన్ని పెంపొందిస్తాయి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఏప్రిల్ 5, (ప్రజాజ్యోతి): ఇఫ్తార్ విందు సోదర భావాన్ని పెంపొందిస్తాయని ప్రభుత్వ విప్ వేము లవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ లోని మహమ్మద్ మజీద్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం మత పెద్దలతో కలిసి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు చాలా పవి త్రమైనదని, నెల రోజుల పాటు ముస్లిం సోదరి సోదరీ మణులు దీక్షలతో ఉపవాసాలు ఉంటారని అల్ల ఆశీ స్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతూ సోదర పెంపొందిస్తాయని, ప్రజలు పండు గలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కాంగ్రెస్ నాయకులు చిలక రమేష్, మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ ఇమామ్, అజ్మత్ అలీ, షేక్ రియాజ్, పట్టణ ముస్లిం కమిటీ మాజీ అధ్యక్షులు మొహమ్మద్ అంజద్ పాషా, ఇఫ్తేఖార్ హుస్సేన్,షేక్ ఇంతియాజ్, మత పెద్దలు,ముస్లిం నాయకులు తదిత రులు పాల్గొన్నారు.